# 8

# భాషలు మాట్లాడుట & పరిశుద్ధాత్మ

*“భాషతో ఎవడైనను మాటలాడితే, ఇద్దరు అవసరమైన యెడల ముగ్గురికి మించకుండ, వంతులచొప్పున మాటలాడవలెను, ఒకడు అర్థము చెప్పవలెను. అర్థము చెప్పువాడు లేనియెడల అతడు సంఘములో మౌనముగా ఉండవలెను గాని, తనతోను దేవునితోను మాటలాడుకొనవచ్చును” (1 కొరింథీ. 14:27, 28).*

భాషలు మాట్లాడే అభ్యాసం క్రొత్త నిబంధనలోనిదే గాని పాత నిబంధనలోనిది కాదు.[1] “యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకు ఒక్కటే రీతిగా ఉండును” అనే ప్రతిపాదనకు అర్థం (హెబ్రీ. 13:8) ప్రతి తరములోను ఆయన ఒకే విధమైన అద్భుతకార్యములు చేయును అని అయ్యుంటే – సృష్టి ఆరంభం నుండి దేవుని వెంబడించిన జనులు నేర్చుకొనిన భాషలతో మాట్లాడుతూ ఉండవలసియుంది. అంతేకాదు, భాషలు మాట్లాడడమనేది ఆత్మ సంబంధమైన హెచ్చుస్థితికి గురుతైయున్నట్టయితే, ప్రభువు భాషలతో మాట్లాడినట్టు రికార్డు చేయబడక పోవడం వింతగా ఉంటుంది. బైబిలు యొక్క దీర్ఘ చరిత్రకాలంలో, భాషలు మాట్లాడడం అనేది యెరూషలేములో పెంతెకొస్తు దినాన అపొస్తలులచే ఒకసారి (అపొ. 2:1–11); కైసరయలో ఒకసారి, అన్యజనులకు ద్వారము తెరువబడినప్పుడు (అపొ. 10:44–46); ఒకసారి ఎఫెసులో, పన్నిద్దరు మార్పు పొందిన వారిచే (అపొ. 19:6); కొరింథులోని ప్రభువు సంఘ సభ్యులచే (1 కొరింథీ. 12:10, 28; 13:8; 14:2–28). కొరింథు సంఘములో తప్ప ఈ అభ్యాసం వేరెక్కడను కొనసాగినట్టు క్రొత్త నిబంధనలో ఎక్కడను సూచింపబడలేదు.

## భాషలతో మాట్లాడడమంటే ఏమి?

*Leshonah* అనే హెబ్రీ పదం తరచుగా “నాలుక” అని తర్జుమా చేయబడింది – దేహములో భాషను పుట్టించే అవయవాన్ని సూచించుతూ (న్యాయాధి. 7:5; 2 సమూ. 23:2) – లేక “భాష” (ఎస్తేరు 1:22; 3:12; యిర్మీయా 5:15; యెహెజ్కేలు 3:5, 6). *Leshonah* అనే హెబ్రీ పదానికి గ్రీకు తర్జుమా *glossa* (యెషయా 28:11ను 1 కొరింథీ. 14:21తో పోల్చు; Gk.: *eteroglossois*). *Glossa* అంటే, దేహములో అవయవమైన నాలుక కావచ్చు (మార్కు 7:33, 35),[2] అగ్ని జ్వాలలో విభాగింపబడిన భాగం కావచ్చు (అపొ. 2:3), లేదా భాష కావచ్చు (అపొ. 2:4, 11, 10:46; 19:6).

భాషలు మాటలాడినట్టు చేయబడిన తొలి రికార్డు సంఘటన పెంతెకొస్తు దినాన

అపొస్తలులచే జరిగింది, అది అద్భుతరీతిగా వెవ్వేరు భాషలు మాట్లాడడం; లేక అపొస్తలులు మాట్లాడింది ఏదైనా అనేకమైన యితర భాషలవారికి అర్థమయ్యింది (అపొ. 2:4-11). అపొస్తలులు అన్యభాషలతో మాట్లాడగా, జనసమూహాలు "తమ తమ భాషలో" దాన్ని అర్థం చేసికొన్నారు (అపొ. 2:4). అక్కడున్న అవిశ్వాసులైన యూదులకు ఇది బహుగా ఒప్పింపబడిన గురుతైయుంది (1 కొరింథీ. 14:22).

దీనివెంట, తక్కిన అపొస్తలులతో పాటు పేతురు లేచి నిలిచి జనులతో మాట్లాడాడు (అపొ. 2:14). కూడివచ్చినవారిలో ప్రతి ఒక్కరు గ్రహించగలిగారంటే, అతడు ఒక్క భాషనే మాట్లాడాడని కాదు గాని అనేక భాషలలో వారు దాని అర్థం చేసికొన్నారు. అనేక దేశములనుండి యెరూషలేమునకు వచ్చిన యూదులు (అపొ. 2:5-11) ద్విభాష పరిచయస్తులు; పేతురు హెబ్రీలో మాట్లాడితే వారు అర్థం చేసికోగలరు.

మరొక సందర్భంలో (అపొ. 20:16) యెరూషలేములో అనేక భాషల పూర్వ చరిత్రగల యూదులకు పౌలు ప్రసంగించాడు (అపొ. 21:27). వారు హెబ్రీ భాషను యికను వాడుతున్నందున, హెబ్రీ భాషతో అతడు మాట్లాడినప్పుడు వారు అర్థం చేసికో గలిగారు (అపొ. 21:40).

## భాషలు మాట్లాడడాన్ని గూర్చి పౌలు ఉపదేశించిందేమి?

పౌలు ఉపయోగించిన *glossai* (బహువచనం *glossa*), "భాషలు," 1 కొరింథీ. 1లో ప్రయోగింపబడిన రూపంలో నాల్గు భావాల చుట్టు ప్రస్తుత తర్కము జరుగుతుంది. (1) పరలోకపు భాషలు, (2) ఉద్రేకపూరితమైన పలుకులు - ఏ భాషతో కూడినవి కావు, (3) పాండిత్యంగలవారిచే అర్థం చేసికోబడే నాగరికమైన ప్రసంగం, లేక (4) మాట్లాడిన వ్యక్తి గ్రహించినా గ్రహించకపోయినా పలుకబడిన మానవ భాషలు ప్రతిపాదింపబడిన నాల్గవ భావం మాత్రమే సరియైనదిగా ఉండవచ్చు.

యెరూషలేములో పెంతెకొస్తు పండుగను ఆచరించడానికి ఆయా దేశాలనుండి కూడివచ్చిన యూదుల స్థానిక భాషలు అపొ. 2:4, 11లోని భాషలైయున్నట్టున్నాయి. ఆ దినాన ఇతర దేశపు భాషలు ఎరుగని అపొస్తలులు, అక్కడ కూడియున్న జనుల దేశపు భాషలలో మాట్లాడినట్టు చెప్పబడింది. వారు *glossai* ("భాషలలో"; అపొ. 2:11), మాటలాడారు (అక్షరార్థంగా "ప్రాంతీయ భాషలో" అనేది "భాష" అని తర్జుమా చేయబడింది [అపొ. 1:19; 2:6, 8] మరియు "ప్రాంతీయ భాష" [అపొ. 21:40; 22:2; 26:14 ]). ఈ పదాలు క్రొత్త నిబంధనలో ఎరిగిన భాషలకే ఉపయోగించబడింది.

*Glossai* ని ఆయా భాషలు మాట్లాడువారిని లేక లోకపు ప్రజలను సూచించడానికి ప్రకటన గ్రంథం ఉపయోగిస్తుంది (ప్రకటన 5:9; 7:9; 10:11; 11:9; 13:7; 14:6; 17:15). పరలోకపు భాషలను గాని, ఉద్రేకపూరితమైన పలుకులను గాని, లేక ప్రార్థన భాషలను గాని ఈ పదము సూచించదు.

1 కొరింథీ. 14లో పరలోక భాషలు, ఉద్రేకపూరితమైన భాషలు (ఉద్వేకపు - ఉద్రేకము, పారవశ్యం చెందినట్టు జనులు భాషలుకాని పలుకులు) లేక నాగరికపు

భాషలు అనే భావాన్ని పౌలు ఉపయోగించియున్నట్టయితే, *glossai* అనే దానికి బైబిల్లో మరెక్కడా ఉపయోగించని భావాన్ని అతడు ఉపయోగించాడని తేలుతుంది. అయితే *glossai* అనే తన ప్రయోగంలో పౌలుకు తెలిసిన భాషలను ఉద్దేశించినట్టు – ఈ క్రింది వాస్తవాలను బట్టి విదితమౌతుంది:

1. "భాషలను" పౌలు పరిశుద్ధాత్మ వరముగా బోధించాడు (1 కొరింథీ. 12:10). దేవుడే వాటిని సంఘములో ఉంచినట్టు తెలిపాడు (1 కొరింథీ. 12:10, 11, 28).

2. భాషలు మాట్లాడడం ఉపదేశించడం కొరకు ఉద్దేశింపబడింది (1 కొరింథీ. 14:6).

3. భాషలు అవిశ్వాసులకు సూచనలుగా ఉపయోగించబడ్డాయి (1 కొరింథీ. 14:22). ఏదోయొక అద్భుతం జరుగుతుందని అవిశ్వాసి తీర్మానించలేక పోయినట్టయితే, భాషలు మాట్లాడడం అతనికి దేవుని శక్తి వానికి గురుతైయుండదు.

4. భాష మాట్లడేవాని క్షేమాభివృద్ధికొరకు (1 కొరింథీ. 14:4) లేక, దానికి అర్థం చెప్పబడినట్టయితే అది సంఘ క్షేమాభివృద్ధికొరకు ఉద్దేశింపబడింది (1 కొరింథీ. 14:5). సొంత క్షేమాభివృద్ధి నిమిత్తము సంఘములో భాషలు మాట్లాడడానికి 4వ వచనంలో పౌలు అనుమతినివ్వడం లేదు. దానికి బదులుగా, భాషకు అర్థం చెప్పకుంటే, భాష మాట్లాడేవానికి మాత్రమే ఉపయోగముంటుందని అతడు సూచించాడు. అర్థం చెప్పేవాడు లేకుంటే, భాష మాట్లాడేవాడు మాట్లాడకుండాలని అతడు తరువాత సూచించాడు (1 కొరింథీ. 14:28), ఎందుకంటే తాము అర్థం చేసికోలేని ఏ విషయంలోను సంఘం క్షేమాభివృద్ధి పొందలేదు గనుక (1 కొరింథీ. 14:5).

సంఘ కూడికలో జరిగేదేమైన వ్యక్తిగత క్షేమాభివృద్ధికొరకు కాక, కూడిక యొక్క క్షేమాభివృద్ధికొరకు జరిగేదైయుండాలని పౌలు సూచించాడు (1 కొరింథీ. 14:5, 12, 26), భాషలనేవి కేవలం అర్థరహితమైన ఉద్రేకపూరిత పలుకులే అయ్యున్నప్పుడు, వాటికి అర్థం చెప్పవల్లపడదు సరిగదా, సంఘం వాటివలన క్షేమాభివృద్ధి పొందనేరదు.

5. 1 కొరింథీ. 14:21లో భాషలు మాట్లాడడాన్ని గూర్చి పౌలు యెషయా 28:11ను సూచించింది యితర దేశపు భాషలు. ఈ "భాషలు" ఉద్రేకపూరితమైన పలుకులు గాని దేవదూతల భాషలు గాని కానేకావు.

6. *Hermeneus* అనే గ్రీకు పదం ఆయా రూపాలలో[3] అర్థం "తర్జుమా చేయు," "తర్జుమా," లేక "తర్జుమా చేయువాడు" అని అర్థమిస్తుంది. ఎరిగిన పదాలను నిజమైన భాషలోనికి తర్జుమా చేయడాన్ని ఈ పదం సూచిస్తుంది. ఈ నియమానికి ఒకే మినహాయింపు లూకా 24:27, అక్కడ విన్నవారికి అర్థంకాని లేఖన భాగాలను "వివరించడం" అనే భావంతో ఉపయోగించబడింది. 1 కొరింథీ. 14లోని "భాషలు" అనే పదం తర్జుమా చేయడానికి వీలైన భాషలతో కూడినవని యిది అర్థధ్వనిస్తుంది.

తర్జుమా చేసేవారందరు తర్జుమా చేయగల తమ సామర్థ్యాన్ని ఆత్మ సహాయముతో పొందారో లేక తాము ముందుగా నేర్చుకున్న భాషల యొక్క వ్యక్తిగతమైన గ్రహింపుతోనే పొందారో అనేదాన్ని గూర్చి క్రొత్త నిబంధనలో ఏమియు చెప్పబడలేదు. అర్థం చెప్పగల సామర్థ్యం ప్రస్తావింపబడిందేగాని, అర్థం చెప్పే మూలం ఎల్లవేళలా యివ్వబడలేదు

(1 కొరింథీ. 14:27, 28). భాషను నేర్చుకున్నవాడు అర్థం చెప్పవచ్చు, నేర్చుకొనకుండగనే పరిశుద్ధాత్మ సామర్థ్యం కలుగజేయుటవలన భాషకు అర్థం చెప్పవచ్చునని యిందు గుప్తం చేయబడింది ( 1 కొరింథీ. 12:10, 11). అర్థం చెప్పడానికి భాషను నేర్చుకున్న వ్యక్తి సామర్థ్యముందంటే, ఆ భాషలు ఎరిగిన భాషలనే విషయాన్ని స్థిరపరచుతుంది.

పరదేశంలో మిషినెరీకి ఈ లేఖన భాగము యొక్క సందర్భాన్ని వర్తింపజేయవచ్చు. తన శ్రోతలలో ఎవరును తన భాషకు అర్థం చెప్పలేకయుంటే, అతడు మౌనంగా ఉండవలసియుంటుంది. అతని మాటలు అర్థం చేసికోలేనివారు అతనివలన మేలు పొందలేరు.

అది తర్జుమా చేయబడకముందు పలుకుకు అర్థముండాలి. అర్థం లేని ఉద్రేకపు పలుకులకు అర్థం చెప్పడం అసాధ్యం. కొరింథులోని భాషలకు అర్థం చెప్పవచ్చుననే సూచన (1 కొరింథీ. 14:5, 13, 27), భాషలు మాట్లాడమనేది నిజమైన భాషలతో కూడినవని తెలుపుతుంది.

## భాషలు మాట్లాడడంలోని ఉద్దేశమేమి?

1 కొరింథీ. 14:2లోని “భాషలు” దేవదూతల భాషలు లేక ప్రార్థన భాషలు – ఎవరూ అర్థం చేసికోలేరని కొందరు తీర్మానించారు. అలాటి తీర్మానం పౌలును 14లో తన్నుతాను ఖండించుకున్నవానిగా చిత్రిస్తుంది. ఈ వచనాన్ని గూర్చి Fred Fisher చెప్పింది సరియైనది: “దాన్ని ఎవరే అర్థం చేసికోలేరని కాదు, అక్కడ ఉన్నవారిలో ఎవరే దాన్ని అర్థం చేసికోలేరని.”[4]

1 కొరింథీ 14లో, భాషలు మాట్లాడడానికి సంబంధించి పౌలు ఈ క్రింది హెచ్చరికలను యిచ్చాడు. ఈ వరము సమాచారమందించ ఉద్దేశింపబడినట్టు అతడు సూచించాడు:

1. భాషలు సంఘక్షేమాభివృద్ధికొరకు అర్థం చెప్పబడాలి (5 వ.). ఈ వాస్తవాన్ని ఆధారం చేసికొని, భాష మాట్లాడేవానికి యివ్వబడిన సమాచారము కేవలం అర్థంలేని పలుకులు కావు, సరిగదా, అది స్వప్రయోజనమునకై ఉద్దేశింపబడినవి కావు గాని సంఘము కట్టబడుటకై ఉద్దేశించిన సమాచారముతో కూడినదైయుంటుంది. సంఘానికి దాని అర్థం చెప్పబడకపోయినట్టయితే, దానివలన ఉపకారం పొందగలినవాడు మాట్లాడేవాడే (అతనికి ఆ భాష అర్థమైయుంటే). భాష మాట్లాడేవాడు భాషకు అర్థం చెప్పగలిగినట్టు ప్రార్థించి, అతడు స్థానికి సంఘానికి క్షేమాభివృద్ధి కలిగించువాడైయుంటాడు (5, 12, 13 వచనాలు).

2. సంఘానికి క్షేమాభివృద్ధి కలిగించే భాషలు మాట్లాడుచు, “సత్యమును బయలు పరచవలెననియైనను జ్ఞానోపదేశము చేయవలెననియైనను ప్రవచింపవలెననియైనను బోధింపవలెననియైనను” ఉద్దేశం కలిగియుండాలని పౌలు అన్నాడు (6 వ.). ప్రత్యక్షత, జ్ఞానము, ప్రవచనము ఉపదేశము అనేవి దేవునినుండి వచ్చు సమాచారమైయుంటుంది (1 కొరింథీ. 12:8, 10, 28–30). అలాటి సమాచారాలచేత సంఘము ఉపకారం

పొందాలంటే అవి అర్థమయ్యే మాటలతో అందింపబడవలసియుంటుంది. ప్రార్థన భాషలు లేక దేవదూతల భాషలనే భావనను పౌలు ఎక్కడను సూచించలేదు.

3. ఆరాధనకైనా, యుద్ధానికైనా యూదులకు పిలుపు నివ్వదలచుకుంటే, తగిన వాయిద్యాలతో శబ్దం చేయాలి. అలాగే విన్నవారికి సహాయం చేయగల సందేశాన్ని భాషలు తెలియజేస్తుండాలి (7, 8 వచనాలు). మాట్లాడేవాడు వినేవాడు అర్థం చేసికొగల శబ్దాలను చేయాలి; లేకుంటే పలికినదేమో ఎవనికీ తెలియదు (9 వ.).

4. లోకములో అనేక భాషలున్నాయి (Gk.: *phonon* అంటే “శబ్దాలు”; 10 వ.). ప్రయోజనకరమైన శబ్దాలు, భాషలు అర్థసహితమైన భావాలను తెలియజేస్తాయి. భాష పరిచయంలేనిదైతే, ఒక పరదేశి మాటలు వినడంకంటె శ్రోత ఎక్కువైన గ్రహింపు పొందలేడు (11 వ.).

5. “ఆమేన్” అని చెప్పునట్లు శ్రోత తన హృదయపూర్వకపు ఏకీభావాన్ని తెలుప గలుగునట్టు భాషలు ఉద్దేశింపబడ్డాయి. భాషను అర్థం చేసికోలేనివాడు “ఆమేన్” అని చెప్పలేడు, ఎందుకంటె చెప్పబడినదేమో అతనికి తెలియలేదు (16 వ.).

“Idiot” అనే పదం *idiotes* అనే పదంనుండి వచ్చింది. 23, 24 వచనాల్లో “ఉపదేశం పొందనివాడు” అని అది తర్జుమా చేయబడింది. అంటే, నేర్పులేనివాడు (అపొ. 4:13; 2 కొరింథీ. 11:6). ఆ ప్రత్యేకమైన భాషలు చదువుకున్నవానికి ఆ భాష అర్థమౌతుందని అందు గుప్తం చేయబడింది. ఇందు మూలంగా మనం తీర్మానించే దేమంటే – భాషలంటే – ఆ భాషలు మాటాడ నేర్చుకున్నవారు అర్థం చేప్పేవారు లేకుండానే వాటిని అర్థం చేసికోగలరు.

6. భాషలు అవిశ్వాసులకే సూచకమైయున్నవి (22 వ.). శ్రోతలలో ఎవరో అవి దేవుడనుగ్రహించిన భాషలని తీర్మానించినట్టయితే, అలా చేయబడిన శబ్దాలు సూచకమైయుండవు. పెంతెకొస్తు దినాన యూదులు విన్నది, దేవుని కుడి పార్శ్వమునకు క్రీస్తు హెచ్చింపబడిన దానికి రుజువైయున్నట్టు పేతురు తెలిపాడు (అపొ. 2:4–11, 23). భాషలు మాట్లాడడం అవిశ్వాసులైన యూదులను ఒప్పించు గొప్ప సూచకమైయుంది.

అపొస్తలులు పలికిన మాటలను గూర్చి యూదులు యిలా అన్నారు: “... మన మందరమును, వీరు మన భాషలతో దేవుని గొప్పకార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి” (అపొ. 2:11బి). మానవేతర భాషలుగాని, ఉద్రేకపూరిత పలుకులుగాని అలాటి ప్రతిపాదన చేసేలా వారిని కదిలించేవి కావు. పైగా ఈలాటివి వారిని “విభ్రాంతి”పరచి ఆశ్చర్యపడేలా చేసేవికావు (అపొ. 2:7) (దానికి బదులు, గలిలయులు తాము నేర్చుకొనిన భాషలు మాట్లాడడం విభ్రాంతి కలిగించిందంటే ఆశ్చర్యపడనవసరం మనకు లేదు). దేవుడు వారిద్వారా మాట్లాడాడనడానికి ఆ రోజున అపొస్తలులు మాట్లాడిన భాషలే ఒప్పించే “రుజువులు”గా ఉన్నాయి.

## మాట్లాడే భాషల్లో ప్రార్థనలు లేక దేవదూతల భాషలున్నాయా?

నేడు భాషలు మాట్లాడతామని చెప్పుకొనేవారు పరదేశాల్లోకి వెళ్లినప్పుడు, ఆ దేశపు

భాషలు మాట్లాడడానికి బదులు, భాషలకు, అర్థం చెప్పే తర్జుమదారులను ఉపయోగించు కుంటారు. "భాషలు మాట్లాడతారు గదా, తర్జుమాదారులను ఎందుకు ఉపయోగించు కుంటారు?" అని అడిగితే, ఈ సందిగ్ధాన్ని తప్పించుకొనడానికి, తాము మాట్లాడేది "ప్రార్థనా భాషలు లేక దేవదూతల భాషలు" అని చెప్పి తప్పుకుంటారు. "తమతోను దేవునితోను మాటాలాడుకొనవచ్చును" అనే ప్రయోగం మీద వారు ఆధారపడతారు 1 కొరింథీ, 14:28బి. ఏదియెలాగున్నా, యిలా తరచుగా కొట్‌చేసే ఈ లేఖన భాగం కూడ, భాషకు అర్థం చెప్పేవాడు లేని పక్షంలో "అతడు సంఘములో మౌనముగా ఉండవలె"ను అని తెలిపింది. సంఘకూడికలో వినిపించేలా శబ్దం చేస్తూ గొణగడానికి కూడా యిది అనుమతించదు. "మౌనము" అనేది *sigao*, అనేదానినుండి తర్జుమా చేయబడింది. అంటే, ఏవిధమైన శబ్దము చేయకుండుమని దాని అర్థం – "నిశబ్దము" (లూకా 9:36; 20:26; అపో. 12:17; 15:12, 13 [''మాటలాడుట మాను''] రోమా 16:25 ["రహస్యము"] 1 కొరింథీ. 14:28, 30, 34).

భాషలు మాట్లాడతామని చెప్పుకునే అనేకులు – చెప్పబడిందేమో సాతానుకు అర్థం కాకుండ నిరోధించడమే దాని ఉద్దేశమని, అది "ప్రార్థన భాష"యని అంటారు. సాతానుకు భాషలు అర్థం కావని వారికెలా తెలుసు? దైవప్రత్యక్షత ఎప్పుడే అలాటి ప్రతిపాదనను చేయలేదు.

భాషలతో మాట్లాడేవాడు తానెరుగని భాషలో, అర్థం చెప్పేవాడులేనప్పుడు, తనతోను దేవునితోను మాట్లాడుకోమని 1 కొరింథీ. 14:28 చెప్పలేదు. తాను గ్రహించగల భాషలో తనతోను దేవునితోను మాట్లాడుకొనవచ్చును. లేఖనంలో చెప్పబడిన భావం యిలాగే గోచరిస్తుంది. తనకు తానే ఆ భాషను గ్రహించగలిగినా లేక అర్థం చెప్పగలిగినా, అప్పుడు అర్థం చెప్పగలవాడు ఉన్నట్టే. అతడు మాట్లాడగలడు స్థానిక సంఘ క్షేమాభివృద్ధికొరకు అర్థం కూడ చెప్పవచ్చు. అతడు అర్థం చెప్పలేకపోతే, తనకు తాను చెప్పుకుంటుంది తాను గ్రహించలేడు సరిగదా దేవునితో తాను చెప్పుకునే సంగతియు తాను గ్రహించలేడు.

ఆత్మ – వరముపొంది అర్థం చెప్పగలవారు ఉన్నట్టు భాషలు మాట్లాడుతామనే అనేక గుంపులవారు నమ్ముతారు. ఇది నిజమైతే, వారిలో ఎవరును భాషలతో వ్యక్తిగతమైన ప్రార్థనలు దేవునితోను తమతోను మాట్లాడుకునేవి చేయకూడదు. వారి సొంత వాదాన్ని బట్టి, అర్థం చెప్పేవారు ఎవరును లేకుంటేనే ఈ పని జరగాలి.

ప్రేమ లేకుంటే కృపావరములు అర్థరహితమైయుంటాయనే ప్రతిపాధనతో 1 కొరింథీ. 13:1–3లో పౌలు నొక్కి చెప్పాడు. కొరింథీయులందరికంటెను అతడు ఎక్కువగా భాషలు మాట్లాడగలవాడైనా ( 1 కొరింథీ. 14:18), తాను దేవదూతల భాషలతో మాట్లాడుచున్నట్టు చెప్పుకోలేదు, సరిగదా. తాను మర్మములన్నియు ఎరిగిన వాడైనట్టుగాని, కొండలను పెకలించే విశ్వాసము కలిగినవాడైనట్టుగాని, బీదల పోషణకు తన ఆస్తినంతయు యిచ్చినట్టుగాని, కాల్చబడుటకు తన శరీరమును అప్పగించినట్టుగా గాని చెప్పుకోలేదు. అలాగే, తన ఆత్మ ప్రార్థించినట్టు భాషతో ప్రార్థించి, తన మనస్సు ఆ ప్రార్థన అర్థాన్ని గ్రహించినట్టు చెప్పుకోలేదు. దానికి భిన్నంగా, ఆత్మతో ప్రార్థింతును, గ్రహింపుతోను ప్రార్థింతునని అతడు తెలిపాడు (1 కొరింథీ. 14:15; KJV). ఇతరులు గ్రహించలేని

భాషలో "పదివేల మాటలకంటె" వారు గ్రహించగల "అయిదు మాటలు" పలకడానికి తాను యిష్టతను కనుపరచాడు (1 కొరింథీ. 14:19).

## భాషలు మాట్లాడడంలో అన్యభాషలు చోటు చేసికొన్నాయా?

1 కొరింథీ. 12, 14లోను భాషలు. ప్రార్థనలు లేక పరలోకపు భాషలు అనే తీర్మానం చేయాలంటే, ఎవరి భాషను వారు ఎరుగరో – వారికి అర్థమయ్యేలా భాషలు మాట్లాడేవారు మాట్లాడవలసిన బాధ్యతనుండి తప్పుకోలేరు. పెంతెకొస్తు దినాన అపొస్తలులు చేసిన పని కేవలం అదే (అపో. 2:4–11). అపొస్తలులవలెనే గాఢమైన విశ్వాసమో లేక మాట్లాడగల సామర్థ్యమో పరిశుద్ధాత్మ వరముగా ప్రసాదించినట్టయితే, భాషలు మాట్లాడతామని చెప్పుకునేవారు తమ సొంత పరీక్షలోనే తప్పిపోతారు. వారు నేర్చుకొని ఎన్నడును వినని భాషలు వారు మాట్లాడలేకపోయినా, లేక వినువారికి గురుతుగా బోధింపబడినా, అపొస్తలులు జరిగించినదాన్ని వారు చేయలేరన్న మాటే, పెంతెకొస్తుదినాన సంభవించిన భాషలు మాట్లాడడం నిలిచిపోయింది. లేకున్నట్టయితే, భాషలు మాట్లాడేవారు యితర దేశాలకు వెళ్లి, ఆ భాషలు నేర్చుకోకుండగనే వాటిని మాట్లావలసియుంటారు. అపొస్తలులు చేసిన దానిని ప్రజలు నకిలీ తీయలేకపోయినట్టయితే, ఆలాటి భాషలు మాట్లాడే కార్యక్రమం ముగిసిపోయిందనే చెప్పాలి.

భాషలు మాట్లాడతామని చెప్పుకునేవారు, యితర భాషల జనులతో మాట్లాడేటప్పుడు తర్జుమాదారులను ఉపయోగించుకున్నట్టయితే, పెంతెకొస్తు దినాన అపొస్తలులు మాటలాడినట్టు మాటలాడగల శక్తికలవారు కాదని రుజువు చేయబడుతుంది. తాము నేర్చుకొనని భాషలలో దైవసందేశాన్ని అందించగల శక్తిని దేవుడు అపొస్తలులకిచ్చాడు. నేడు ఆలాటి కార్యం చెయలేకపోడానికి కారణం దేవుడు ఆలాటి శక్తిని యివ్వలేక పోవడంవలన కాదు, కాని భాషలు మాట్లాడడం నిలిచిపోయిందని రుజువైయుంటుంది. అట్టిది నిలిచిపోయినట్టయితే, మాట్లాడేవానికి తెలియని వినేవారికి తెలిసిన భాషల్లో మాట్లాడడం కొనసాగుతూ ఉండాలి.

భాషలు మాట్లాడతామని చెప్పుకున్న సంఘాల్లో – తరచుగా – లేక పురుషులకంటె ఎక్కువగా – స్త్రీలే సహజంగా మాట్లాడతారు. పౌలు యిలా రాశాడు: "స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను ... మాటలాడుటకు వారికి సెలవు లేదు ... సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము" (1 కొరింథీ. 14:34, 35) స్త్రీలు మాటలాడ బలవంత పెట్టబడరు, ఎందుకంటె, "ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల స్వాధీనములో" ఉంటాయి (1 కొరింథీ. 14:32). పౌలు ప్రభువు యొక్క ఆజ్ఞలనే రాశాడు (1 కొరింథీ. 14:37).

భాషలకు అర్థం చెప్పేవాడు లేకుండ స్థానిక సంఘంగా కూడినవారందరు భాషలతో మాటలాడనారంభించితే, వారి మధ్యకు వచ్చిన అవిశ్వాసి అర్థం చేసికొనకపోగా, వారందరు పిచ్చిపట్టినవారని అతడు భావించును గదా (23 వ.). ప్రవచించే, ఒక్కొక్కడు అర్థమయ్యే మాటలతో మాట్లాడుతూ ఉంటే, దానికి విరోధమైనది నిజమైయుంటుంది (24, 31 వచనాలు). భాషలతో మాట్లాడేవాడు ఒక్కొక్కడు ఒక్కొక్కసారి మాట్లాడాలి,

అలా ముగ్గురు మించకుండ మాట్లాడాలి. అదే సమయంలో ఒకడు అర్థం చెప్పుతూ ఉండాలి. అర్థం చెప్పేవాడే లేకుంటే భాషలతో మాటలాడేవారు మౌనంగా ఉండిపోవాలి (1 కొరింథీ. 14:27, 28).

పౌలు ప్రకారం భాషలు మాట్లాడడమనేది తక్కువ (స్థాయి) వరమైయుంది (1 కొరింథీ. 14:5). భాషలు మాట్లాడడం, భాషలకు అర్థం చెప్పడమనేవి జాబితాలో అడుగు భాగాన పెట్టడం వలన కూడా ఈ సంగతి తెలియబడుతుంది (1 కొరింథీ. 12:10, 30). ప్రాముఖ్యత యొక్క క్రమంలో కృపావరములను పేర్కొన్న తరువాత, “కృపావరములలో శ్రేష్ఠమైనవాటిని ఆసక్తితో ఆపేక్షించుడి” అని పౌలు హెచ్చరించాడు (1 కొరింథీ. 12:31ఎ). అటు తరువాత, 1 కొరింథీ. 13లో, ప్రేమ శ్రేష్ఠమైన మార్గమని పౌలు తెలిపాడు.

## భాషలు మాట్లాడడం ఆగిపోయిందెప్పుడు?

“భాషలు మాట్లాడడం ఆగిపోయిందా” అనేది మన ప్రశ్న కాదు, “భాషలు మాట్లాడడం ఆగిపోయిందెప్పుడు?” అనేది మన ప్రశ్న. భాషలు మాట్లాడడం నిలిచిపోతుందని 1 కొరింథీ. 13:8 తేటగా తెలిపింది.

కృపావరములకంటె ప్రేమ శ్రేష్ఠమైనదని 1 కొరింథీ. 13లో పౌలు చూపాడు (1 కొరింథీ. 12:31బి). తాను ఈ క్రింది కారణాలను తెలిపాడు: (1) ప్రేమ లేకుండ భాషలు మాట్లాడడం అర్థరహితమైన శబ్దాలు మాత్రమే (1 వ.). (2) ప్రేమలేకుండ, దైవికంగా ప్రసాదింపబడిన జ్ఞానముగాని, విశ్వాసముగాని వ్యర్థమే (2 వ.). (3) ప్రేమ లేకుండ, పేదల పోషణకు ఆస్తియంతయు యిచ్చినా, కాల్చబడుటకు శరీరమే అప్పగించినా ప్రయోజనముండదు (3 వ.). (4) అద్భుతమైన కృపావరములు నిలిచిపోగా, ప్రేమ నిలిచియుంటుంది (8, 13 వచనాలు).

పరిపూర్ణమైనది వచ్చినప్పుడు, ప్రవచనము, భాషలు మాట్లాడడం, జ్ఞానము అనేవి నిలిచిపోతాయి (1 కొరింథీ. 13:8-10). బాల్య స్థితిలో ఉన్న సంఘంతో పౌలు తన్ను పోల్చుకొని, వివరణనిచ్చాడు. కృపావరములు, పౌలు చిన్నతనంలో ఉన్న ఆటవస్తుల వంటివని, తాను మనిషిగా రూపొందిన తరువాత వాటిని వదిలివేసినట్టు చెప్పుకున్నాడు (1 కొరింథీ. 13:11). పైగా అతడింకేమన్నాడంటే – కృపావరములను ఉపయోగించడం అద్దములో చూచిన దానితో పోల్చి, అది తేటైన నిండైన స్వరూపాన్ని యివ్వలేదన్నాడు. అద్దములో చూడడాన్ని సూచనగా చూడడానికి పోల్చి. ముఖాముఖిగా చూడడానికి అద్దంలో చూడడానికిని గల తారతమ్యాన్ని సూచించాడు. బాల్య దశలోని సంఘానికి అవి అవసరమైయున్నా, తాను పరిపక్వం చెందడానికి అవసరమైన ప్రతిదీ యివ్వబడిన తరువాత, అద్భుతముతో కూడిన ఆత్మ సంబంధమైన వరములు నిలిచిపోతాయని తేటగా తెలిపాడు.

“పరిపూర్ణమైనది” (*teleios*;[5] 1 కొరింథీ. 13:10) అనేదాని భావం గ్రహించడం ప్రాముఖ్యం. “మచ్చలేని” లేక లోపములేని అని దాని అర్థం కాదు. దానికి బదులు ఒక

"అంతము"నకు చేరుకొనడం, – పూర్తి ఎదుగుదల – "పూర్తియగు" (మత్తయి 19:21; కొలస్సీ. 1:28) లేక "ఎదుగుట" (1 కొరింథీ. 2:6; 14:20; ఎఫెసీ. 4:13; హెబ్రీ. 5:14).

అది పూర్తిగా ఎదగడానికి అవసరమైనవాటిని సంఘానికి సరఫరా చేయడం కృపావరముల యొక్క ఉద్దేశమైయుంది. దాన్ని సాధ్యం చేయడానికి పలువిధమైన సహాయములు యివ్వబడింది (ఎఫెసీ. 4:11–13). ఎదుగుతూ పరిపక్వమయ్యే దానికి బదులు, కొరింథీయులు ఆత్మసంబంధులైన పసిపిల్లలగానే నిలిచిపోయారు (1 కొరింథీ. 3:1, 2). ఆత్మ సంబంధమైన వారి కృపావరములవలన కలిగే ఉపకారాలను కాయడంలో విఫలమయ్యారు.

కృపావరములున్నందున తాము అధికులమనే భావంగలవారు గ్రహించుకొనవలసిన దేమంటే – ఆ వరములు వాటంతట అవే చాలినవి కావని, బాల్యదశలో ఉన్న సంఘపు ఎదుగుదలకు అవి కేవలం సహాయకములే యని గుర్తించాలి. ఎదుగుదలకు (పరిపక్వానికి) అవసరమైనవాటినన్నిటిని క్రైస్తవులు పొందినప్పుడు, ఆత్మసంబంధమైన వరములు నిలిచిపోతాయి.

క్రైస్తవ ఎదుగుదల వారి అభివృద్ధి వాక్యము మీదనే ఆధారపడియుంది (1 పేతురు 2:2). దీనివలన జనులు ప్రభువైన యేసును ఎరుగగలుగుతున్నారు (2 పేతురు 3:15–18) ఆయనకు కలిగిన సంపూర్ణతలోనికి ఎదుగ చూస్తున్నారు (ఎఫెసీ. 4:13). (ప్రవచనము, భాషలు మాట్లాడడము, జ్ఞానమువంటి) బయలుపరచెడి కృపావరములు వాక్యాన్ని పూర్ణంగా యిచ్చేవరకు, దేవుని వాక్య జ్ఞానమందు సంఘము పరిపక్వమై యుండనేరదు.

ఈ కృపావరముల ద్వారా దేవుని ప్రత్యక్షత అంతయు ఇవ్వబడినప్పుడు, పూర్ణముగా ఉండుట ఎట్లో నేర్చుకొనునట్లు సంఘానికి కావలసిన సమస్తమును కలిగియుంటుంది. ఆ సమయము నిజంగా వచ్చినప్పుడు, ప్రత్యక్షపరచే కృపావరములు నిలిచిపోతాయి. ప్రామాణిక క్రొత్త నిబంధన రచనలు పూర్తిగా వ్రాయబడినప్పుడు యిది జరిగింది. అప్పటినుండి క్రొత్త ప్రవచనంగాని, దైవికంగా ప్రసాదింపబడిన జ్ఞానంగాని, లేక భాషద్వారా బయలుపరచబడిన ఏ ఉపదేశంగాని, లేకుండపోయింది. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్టు" సంఘానికి ఏది అవసరమైనదో దానిని లేఖనాలు సంపూర్ణంగా యిస్తాయి (2 తిమోతి. 3:17).

పౌలు 2 తిమోతి 3:16, 17ను రాస్తున్నప్పుడు, లేఖనాలు బయలుపరచబడడం పూర్తియైనట్టు నమ్మవలసిన అవసరముండదు. అతని ప్రతిపాదన ఆ సమయానికి రాయబడియున్న పాత క్రొత్త నిబంధన లేఖనాలను చేర్చియుండవచ్చు. పౌలు రచనకు ముందు, అప్పుడు, అటు తరువాత జరిగిన బయల్పాటంతయు మనకు అవసరమైన సర్వసత్యాన్ని ప్రసాదిస్తుంది.

"మనము కొంతమట్టుకు ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము" అని పౌలు అన్నాడు (1 కొరింథీ. 13:9). ఇందు "భాషలు" కూడ చేర్చబడతాయి ఎందు కంటె, "ప్రవచనము" "జ్ఞానము" అనేవి యివ్వబడడానికి గాను భాషలు ఒక

సాధనమైయుంది (1 కొరింథీ. 14:6).

అప్పటివరకు యివ్వబడిన బయల్పాటంతా కొంతమట్టుకు అన్నట్టుగా ఉండి పోయింది. ఇక్కడ ఉపయోగింపబడిన గ్రీకు పదము, *merous* అంటే అసంపూర్ణము. "మొత్తమునకు వ్యత్యాసంగా ఒక భాగము" అని అర్థం.[6] *merous* అనే ఈ పదము లూకా 11:36; 15:12; యోహాను 19:23; అపొ. 5:2ల్లో కూడ కన్పిస్తుంది.

ఇప్పుడు కొంతమట్టుకైయున్నదేదో అది పూర్ణమయ్యే సమయం వస్తుంది; అప్పుడు పూర్ణము కానిది నిలిచిపోతుంది. ప్రవచనము, భాషలు మాట్లాడడము, దైవికంగా బయలు పరచబడిన జ్ఞానము అనేవి వాటి ఉద్దేశాన్ని నెరవేర్చినప్పుడు – సంఘము సంపూర్ణమై యుండుటకు అవసరమైనదంతయు యిచ్చినప్పుడు – ఈ కృపావరములు, నిలిచిపోతాయి.

''పూర్ణమైనది,'' ''పూర్ణము కానిది'' అనేవాటిమధ్య తారతమ్యముంది. "భాగమైయున్నది" లేక "పూర్ణము కానిది" బయలుపరచబడిన జ్ఞానమును, ప్రవచనమునై యున్నట్టయితే (1 కొరింథీ. 13:9), "పూర్ణమైనది" అనేదానిలో పూర్ణము కానిది, అంటే, ప్రవచనము, జ్ఞానము అనేవి భాగమైయున్నట్టు గుప్తమైయుంది. పరలోకము, పరిపూర్ణము చేయబడిన స్థితి, క్రీస్తు రాకడ, మరియు ప్రేమ అనేవి ఆలోచన క్రింద లేవు.

1 కొరింథీ. 13:1–8లో ప్రేమను పౌలు చర్చించినా, కృపావరములనే సందర్భంలో దానినతడు చర్చించాడు (1 కొరింథీ. 12–14), ఈ అంశానికి అతడు 8వ వచనంలో తిరిగివచ్చాడు సంఘ పరిధిలో ప్రేమ పెంపొందడమనేది కృపావరములు నిలిచిపోడాన్ని తీర్మానించదు. సంఘము ఎదగడానికి అవసరమైనదాన్ని యివ్వడంలో, అవి వాటి ఉద్దేశాన్ని నెరవేర్చినందున, ఈ కృపావరములు నిలిచిపోయాయి.

దేవుని వాక్యము సంపూర్ణంగా అప్పగింపబడుచుండగా, అది అద్భుతమైన సూచనలద్వారా స్థిరపరచబడింది (మార్కు 16:20; అపొ. 14:3; హెబ్రీ. 2:3, 4), యిందులో భాషలు మాట్లాడడం కూడ చేర్చబడియుంది (1 కొరింథీ. 14:22). ప్రత్యక్షత పూర్తికాగా లేక నిలిచిపోగా, అద్భుత గురుతులు కూడ అలాగే ఆగిపోయాయి, ఎందుకంటె అవి ఉద్దేశాన్ని నెరవేర్చాయి.

## ముగింపు

కొన్ని సందర్భాలలో, మాట్లాడేవారు నేర్చుకొనిన భాషలను అవిశ్వాసులైనవారికి గురుతుగాను తన వాక్యమును బయలుపరచుటకును దేవుడు ఉపయోగించుకున్నాడు (అపొ. 2:11; 10:46; 1 కొరింథీ. 14:6, 22). శ్రోతలు క్షేమాభివృద్ధిచెందునట్లు అర్థం చెప్పేవారు ఉంటేనేగాని భాషలు మాట్లాడుటకు వీలుండదు (1 కొరింథీ. 14:16). భాషలతో మాట్లాడడం, మరియు యితర కృపావరములు వాటి పనిని ముగించిన తరువాత, అవి నిలిచిపోయాయి.

*Glossolalia: From God or Man?* అనే తన రచనలో Jimmy Jividen ఈ క్రింది ప్రధాన హెడ్డింగ్స్‌ను తెలిపాడు. "కృపావరముయొక్క అవసరత నిలిచి పోయింది," "కృపావరము పొందే విధానం నిలిచిపోయింది," మరియు "కృపావరముల అంతాన్ని

పౌలు ప్రవచించాడు."[7] భాషలు, యితర అద్భుతమైన కృపావరములు నిలిచిపోయాయి అనడానికి రుజువుగా ఈ భావాలు బాగుగా సంక్షిప్తం చేయబడ్డాయి.

దేవుని వాక్యము సంపూర్ణంగా బయలుపరచబడి స్థిరపరచబడినందున యిప్పుడు సూచకక్రియలు అనవసరం (మార్కు 16:20). తమ చేతులుంచి కృపావరములను రప్పించడానికి అపొస్తలులు శరీరాలతో లేరు (అపో. 8:14–18; 19:6). కృపావరములు నిలిచిపోతాయని పౌలు చెప్పాడు (1 కొరింథీ. 13:8–10). అపొస్తలులు తమ చేతులుంచినవారిలో చివరి వ్యక్తి మరణంతోనే అది జరిగిపోయింది.

సూచనలు

[1]ఒక సందర్భంలో "అప్పుడు యెహోవా ఆ గాడిదకు వాక్కునిచ్చెను" అని మనం చదువుతాం. గాడిద మాట్లాడింది (సంఖ్యా. 22). [2]లూకా 1:64; 16:24; అపో. 2:26; రోమా 3:13; 14:11; 1 కొరింథీ. 14:9; ఫిలిప్పీ. 2:11; యాకోబు 1:26; 3:5, 6, 8; 1 పేతురు 3:10; 1 యోహాను 3:18; ప్రకటన 16:10 కూడ చూడు. [3]మత్తయి 1:23; మార్కు 15:22, 34; లూకా 24:27; యోహాను 1:38, 41, 42; 9:7; అపో. 4:36; 9:36; 13:8; 1 కొరింథీ. 12:10, 30; 14:5, 13, 26, 27, 28; హెబ్రీ. 7:2 చూడు. [4]Fred Fisher, *Commentary on 1 & 2 Corinthians* (Waco, Tex.: Word Books, 1975), 220. [5]"In English, perfect is the word most often used; the Greek word itself means mature, complete, whole" (Robert G. Bratcher, *A Translator's Guide to Paul's First Letter to the Corinthians* [New York: United Bible Societies, 1982], 128). [6]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 2d ed., rev. William F. Arndt, F. Wilbur Gingrich, and Frederick W. Danker (Chicago, lll.: University of Chicago Press, 1979), 506. [7]Jimmy Jividen, *Glossolalia: From God or Man?* (Fort Worth, Tex.: Star Bible Publications, 1971), 144-47.